క్లుప్తంగా

మదర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయం



మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీఐ సురేందర్‌రెడ్డి

పెన్‌పహాడ్ : మదర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయమని సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మదర్ థెరిస్సా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ మదర్ థెరిస్సా సోషల్ ఆర్గనైజేషన్ నల్లగొండ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బిషప్ దుర్గం ప్రభాకర్, ఎస్‌ఐ రవీందర్, వైద్యాధికారి స్రవంతి, సూర్యాపేట పాస్టర్స్ గౌరవ సలహాదారులు పి. జాన్ మార్క్, బొక్క ఏలియారాజు, పట్టణ అధ్యక్షులు ఇంజమూరి గాబ్రియేల్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

మద్దిరాల : పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితురాలికి సోమవారం పోలీసులు అప్పగించారు. ఎస్‌ఐ వీరన్న తెలిపిన ప్రకారం.. మద్దిరాలకు చెందిన ఓ వ్యక్తి కొన్నిరోజుల క్రితం తన సెల్‌ఫోన్ పోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలను నమోదు చేసి సెల్‌ఫోన్‌ను కనిపెట్టి బాధితుడికి అప్పగించారు.

పాస్టర్స్ కమిటీ ఎన్నిక

పెన్‌పహాడ్ : మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు మీసాల గోవర్ధన్ అధ్యక్షతన సోమవారం అనంతారంలోని క్రీస్తు దేవుని ప్రేమా మందిరంలో ఎన్నుకున్నారు. పాస్టర్స్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడిగా ఇమ్మానుయేలు, కార్యదర్శిగా రవినాయక్, గౌరవ అధ్యక్షులుగా ఎస్. జీవరత్నం, డి.గోపాల్‌నాయక్, చీఫ్ అడ్వైజర్‌గా పేరాల రాజరత్నం, గౌరవ సలహాదారులుగా జేజే సామ్యూల్ సన్, డి. బోయాజ్ నాయక్, ఎల్. లాజర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి. శ్యామ్ దయాకర్, ఉపాధ్యక్షులుగా కిన్నెర ఇమ్మానియేల్, సహాయ కార్యదర్శిగా రవీందర్ నాయక్, కోశాధికారిగా ఎం. ఏసురత్నం, మండల మీడియా కన్వీనర్‌గా మామిడి ఏలీషా రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పి. వీరేష్, ఎల్ సైదానాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సొలొమోనురాజు, సాల్మన్ లింగానాయక్, కోట శ్యాంసన్, ఎజ్రా, యిర్మీయా తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

అర్వపల్లి : భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ సౌజన్యంతో ఈ నెల 30న తొర్రూరులో గిద్దెగళం ఆధ్వర్యంలో జరిగే గద్దర్ అవార్డుల సభను జయప్రదం చేయాలని గిద్దెగళం బృందం సభ్యులు కోరారు. సోమవారం వారు అర్వపల్లిలో కళాకారులకు ఆహ్వాన పత్రికలను పంపిణీ చేశారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూలే–అంబేద్కర్ ఆశయ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య, తెలంగాణ కళావేదిక జిల్లా అధ్యక్షుడు ఎర్ర అనుదీప్, ఆకారం ఉప్పలయ్య, రామకృష్ణ, పాముల కృష్ణయ్య, వెంకటమ్మ, సంధ్య, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

తిరుమలగిరి : వెలిశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024–25 సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లకు సంబంధించిన వాల్ పోస్టర్లను సోమవారం హెచ్‌ఎం కె.అశోక్ రెడ్డి ఆవిష్కరించారు. అర్ధంతరంగా చదువు మానేసిన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ చిల్లంచెట్టి రవీందర్ పాల్గొన్నారు.

అలరించిన కృష్ణుడు, గోపికలు

'సాక్షి' ఆహ్వానానికి విశేష స్పందన వచ్చింది. కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులను కృష్ణుడిగా, గోపికలుగా అలంకరించి ఫొటోలను పంపాలని కోరగా.. తల్లిదండ్రులు తమ పిల్లలను అందంగా ముస్తాబు చేసి ఫొటోలను వాట్సప్ చేశారు. చిన్నారులు అందమైన వేషధారణల్లో ఆకట్టుకున్నారు.



అభిజ్ఞ, జాజిరెడ్డిగూడెం



అద్రిత్, సూర్యాపేట



మిథాన్ష్, సూర్యాపేట



అద్విక్, సూర్యాపేట



రియాన్ష్ రెడ్డి, సూర్యాపేట



చిన్ను, సూర్యాపేట



రిత్విక, తిరుమలగిరి



హాసిని, సూర్యాపేట



మను, సూర్యాపేట



ఆర్యన్, వెలుగుపల్లి



చరణ్య రెడ్డి, తిమ్మాపురం



ద్రుపద్, లోయపల్లి



హర్షిత, కౌశిక్, రెడ్డిగూడెం



చరిత్ రెడ్డి, తిమ్మాపురం



లోహిత్, నిహాంత్, తిరుమలగిరి



లౌక్యశ్రీ, సాయి సన్వి, తిరుమలగిరి



రిషిక, సూర్యాపేట



అనన్య, సూర్యాపేట



నమస్వి, కొమ్మాల



జశ్వన్ రెడ్డి, అక్షయ, తిమ్మాపురం



నివి, రెడ్డిగూడెం



పల్లవి, సూర్యాపేట



రుగ్వేద్, వట్టిఖమ్మంపహాడ్



సహస్ర, అర్వపల్లి



జాన్వి, సూర్యాపేట



రిత్విక్, కుక్కడం



సహర్ష్, సూర్యాపేట



సజ్విత, కోడూరు



వేదాంత్, పిల్లలమర్రి



సహర్ష్, వెలుగుపల్లి



శ్రీహర్ష, అర్వపల్లి



వెర్నిక, తిరుమలగిరి



సంజయ్, సూర్యాపేట
శాన్వి, అర్వపల్లి
శరణ్య, సూర్యాపేట

సంక్షిప్త సమాచారం

షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలి

నూతనకల్ : షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రుణమాఫీపై స్పష్టమైన విధి విధానాలు ప్రకటించలేదని అన్నారు. ఈ నెల 29న తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, బొజ్జ శ్రీను, అందెపల్లి లక్ష్మయ్య, గాజుల జానయ్య, వెంకన్న పాల్గొన్నారు.

రోజుకు 20 కుటుంబాల చొప్పున సర్వే

అర్వపల్లి : కుంచమర్తిలో వైద్యసిబ్బంది సోమవారం ఫీవర్ సర్వే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వివరాలను నమోదు చేసుకున్నారు. రోజుకు 20 కుటుంబాలను సర్వే చేస్తున్నట్లు వైద్యసిబ్బంది తెలిపారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త పగిళ్ల విజయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నివాళి

అర్వపల్లి : అర్వపల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మత్స్య కార్మికుడు మామిడి సోమయ్య అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో అతడి మృత దేహాన్ని సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, దేవస్థాన మాజీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించారు. అలాగే యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్ కూడా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల రాంబాబు, కనుకు శ్రీనివాస్, బింగి శ్రీకాంత్, మామిడి సురేష్, మామిడి నర్సయ్య, చిన్నపుల్లయ్య, రాంబాబు, మల్లేష్, మహేష్ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

మద్దిరాల : కుక్కడం గ్రామానికి చెందిన కొండ మైసయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. దీంతో గ్రామానికి చెందిన మల్లం సతీష్, మద్దెల కాశీం తదితరులు సోమవారం మైసయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మల్లం సాగర్ జ్ఞాపకార్థం అతడి సోదరుడు మల్లం సతీష్ ఆర్థికసాయం అందజేశారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తాం

● తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

నూతనకల్ : అర్హులైన రైతులందరికీ రుణమాఫీని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మాచనపల్లి ఆవాసం గుగులోతు తండాలో ఇటీవల పిడుగుపడి రెండు ఆవులు మృతి చెందగా బాధిత రైతు రాములును, మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదానికి గురైన పన్నాల రమణమ్మను, అనారోగ్యంతో మృతి చెందిన వీరమళ్ల మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, వల్లమల్ల జయాకర్, ఎలిమినేటి కృష్ణప్రశాంత్, కొంపెల్లి మల్లారెడ్డి, పాల్వాయి నాగరాజు, పచ్చిపాల వెంకన్న, ముక్కాల అవిలమల్లు పాల్గొన్నారు.

తుంగతుర్తి : సూర్యతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు లకావత్ యాదగిరి తల్లి లకావత్ అచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ సోమవారం మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అన్నివర్గాలను మోసం చేస్తోంది

● బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వరరావు

పెన్‌పహాడ్ : ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. బీజేపీ సభ్యత్వాల నమోదుపై సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. సెప్టెంబర్ మొదటి వారం నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. పెన్‌పహాడ్ బీజేపీ సభ్యత్వాల ఇన్‌చార్జ్‌లుగా తూముల సాయి, నెమ్మాది నరేష్, మామిడి దినేష్, తాడోజు జనార్దనచారి, ఇసుకపల్లి రవిలను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ చల్ల మల్ల నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండీ అబీద్, మండల అధ్యక్షుడు పోకల రాములు, తాళ్లపల్లి మధు, రమణారెడ్డి, శోభారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ కార్యవర్గం ఎన్నిక

పెన్‌పహాడ్ : పీఆర్‌టీయూ టీఎస్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా సంద్యాల వినోద్, ప్రధాన కార్యదర్శిగా నల్లా శ్రీనివాసులు, మండల అసోసియేట్ అధ్యక్షుడిగా బైరెడ్డి భద్రారెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా మొగిలి సావిత్రి, ఉపాధ్యక్షుడిగా దార నాగయ్య, మహిళా కార్యదర్శిగా తన్నీరు ప్రమీల, కార్యదర్శిగా మన్నె రామిరెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి, బొల్లికొండ కోటయ్య, మాసపత్రిక సంపాదక వర్గ సభ్యుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, కందుకూరి శివశంకర్, నెమ్మని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

తిరుమలగిరి : మున్సిపల్ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ తదితర అంశాలపై పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ సురేష్ మాట్లాడారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలుపవద్దన్నారు. మెసేజ్‌లలో వచ్చే లింక్‌లను ఓపెన్ చేయవద్దని సూచించారు. యువత గంజాయి, మత్తు మందులకు బానిస కావొద్దన్నారు లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల ఎస్‌ఓ సుస్మిత, సునీత, కానిస్టేబుల్ సైదులు, హోంగార్డు వెంకన్న, కళా బృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, గురు లింగం, కృష్ణ, చారి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

కృష్ణాష్టమి వేడుకలను సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లో సాయంత్రం వేళల్లో ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల్లో అలరించారు. – సాక్షి నెట్‌వర్క్



నూతనకల్ : చిల్పకుంట్ల అంగన్‌వాడీ కేంద్రంలో..



సూర్యాపేట టౌన్ : గోపికల వేషధారణలో శ్రీలక్ష్మీవెంకటసాయి ఒకేషనల్ కళాశాల విద్యార్థినులు



సూర్యాపేట టౌన్ : ఉట్టి కొడుతున్న చిన్నారులు, పాల్గొన్న కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్, తదితరులు



మద్దిరాల : కుక్కడంలో ఉట్టి కొడుతున్న గ్రామస్తులు